క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



నందిపేట్: మండలంలోని ఉమ్మెడ, సీహెచ్ కొండూర్ గ్రామానికి చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు దూడ వెంకటేశ్, మోర్తాడ్ ముత్యం, నక్క భోజన్న, ఓంకార్, కటికె మురళి, ఇసూబ్, మన్నె సాగర్, గంగా సాయిలు, సంజీవ్, శ్యామ్‌రావు, సాయి, సురేశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలను స్థానిక గ్రామ కమిటీ సభ్యులు గురువారం పంపిణీ చేశారు. వీడీసీ చైర్మన్ బోగ రామస్వామి, బుచ్చి మల్లయ్య, వినోద్, అధ్యాపకులు మధు కుమార్, వెంకటేశ్, రాజ్‌కుమార్, గంగాధర్, వైష్ణవి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సాలూరలో పరీక్ష ప్యాడ్‌లు ..



బోధన్: సాలూర మండల కేంద్రంలోని జడ్పీ హెచ్‌ఎస్ పదో తరగతి పూర్వ విద్యార్థులు గురువారం ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.13 వేల విలువ చేసే పరీక్ష ప్యాడ్‌లు, పలుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూమయ్య, రాజు, అల్లె లక్ష్మణ్, భీంరావు, మైదపు లక్ష్మణ్, మోహన్, సంగెపు లక్ష్మణ్, హన్మాండ్లు, సయ్యద్, భాస్కర్, ముజామిల్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గంధం సాయిలు, సంతోష్‌యాదవ్, రాజ్‌కుమార్, విఠల్, మహేశ్, కల్లూర్ శంకర్, జ్యోత్స్న, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ



వేల్పూర్: మండలంలోని అంక్సాపూర్ మాజీ సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డికి హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో కాలి తుంటి సర్జరీ జరిగింది. ఆయనను బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం పరామర్శించారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఆర్మూర్ : అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆర్మూ ర్ ఏరియా నూతన కమిటీని ప్రతినిధులు గురువా రం ఎన్నుకున్నారు. ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడిగా జక్కం శేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఆల్గోట్ సాయి లు, ఉపాధ్యక్షుడిగా పర్ష గంగాధర్, సహాయ కార్యదర్శిగా ఇస్తారి రమేశ్, కోశాధికారిగా నర్సయ్య, సభ్యులుగా ఎ లింబాద్రి, మల్కన్న, డి గంగాధర్, వు ప్పాలపల్లి మోహన్, శంకర్, పోషన్న, గుత్ప లింగ న్న, సత్యం, రాజారాం, శేఖర్ ఎన్నికయ్యారు. నూ తన కమిటీకి ప్రతినిధులు బాధ్యతలు అప్పగించి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఐ క్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి వి దేవారం, జిల్లా అధ్యక్షుడు సారా సురేశ్, నాయకులు రాజన్న, ఆకుల గంగారాం, కిషన్ పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్: జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవంలో భాగంగా ఈ నెల 29న నిర్వహించే రైతు మహాసమ్మేళనం, సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు ఆవిష్కరించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపికిషన్, సిర్ప సుదర్శన్, గంగాధర్, వినోద్, పవన్‌కుమార్, అర్విందర్, గుంత గంగాధర్, ఏనుగంటి గౌతం గౌడ్, కందికట్ల వాసు, సందీప్, కప్ప లింగం పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

మోర్తాడ్: పసుపు బోర్డు ప్రారంభ సభను ఈనెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులకు పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొటపాటి నర్సింహ నాయుడు విన్నవించారు. గురువారం మోర్తాడ్‌లో రైతుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పసుపు సాగు చేసే రైతుల చిరకాల వాంఛ తీర్చనున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని కోరారు. బద్దం లింగారెడ్డి, పాట్కూరి తిరుపతి రెడ్డి, రుక్మాజీ తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా ఉండాలి

సాక్షి నెట్‌వర్క్ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పలువురు అధికారులు, ఎస్సైలు సూచించారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా పోలీస్, విద్య, వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో అవగాహన ర్యాలీ, 2కె రన్ నిర్వహించారు. పలు చోట్ల మానవహారంగా ఏర్పడి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం విద్యార్థులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.



పెర్కిట్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి



దాస్‌నగర్‌లో మాట్లాడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారి సోమిరెడ్డి



ఆర్మూర్‌లో 2కెరన్‌లో పాల్గొన్న అధికారులు



నందిపేటలో యువకులు, నాయకులు



ముప్కాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



కమ్మర్‌పల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న యువకులు



వేల్పూర్‌లో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు



మోస్రాలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



రుద్రూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు



బోధన్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి కాంచనరెడ్డి



కోటగిరిలో మాట్లాడుతున్న ఎస్సై సునీల్



బోధన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



రెంజల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



మగ్గిడిలో ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో



లక్కోరలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పెర్కిట్/ వేల్పూర్: ఆర్మూర్ మండలం మగ్గిడి, అమ్దాపూర్ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో బ్రహ్మానందం గురువారం పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. జీపీ కార్యదర్శులు, లబ్ధిదారులు ఉన్నారు. వేల్పూర్ మండలం లక్కోరలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో బాలకిషన్ పరిశీలించారు. జీపీ కార్యదర్శి విజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు రాము ఉన్నారు.

పంటలకు ఊపిరి పోసిన వాన

బాల్కొండ: మృగశిర దాటినా వర్షాలు కురువక, విత్తిన విత్తనాలు మొలకెత్తక పోవడంతో రైతులు ఇన్నాళ్లు తీవ్ర ఆందోళన చెందారు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు మోస్తారు నుంచి భారీ వర్షం కురవడంతో ఆరుతడి పంటలైన మక్క, సోయా పంటలకు ప్రాణం పోసినట్లైంది. మరిన్ని భారీ వర్షాలు కురిస్తే నాట్లను కూడ వేసుకోవచ్చని రైతులు పేర్కొంటున్నారు. పంటకు జీవం పోసేల వర్షం కురవడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పచ్చదనం సంతరించుకున్న మక్క పంట

సంక్షిప్తం

గురువు లేని విద్య గుడ్డి విద్య



మాక్లూర్: గురువు లేని విద్య గుడ్డి విద్యలాంటిదని జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. మండలంలోని అడివి మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు గోలి విష్ణుమూర్తి పదవి విరమణ పొందడంతో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయుడిని సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగోనె సంతోష్, బి శ్రీనివాస్, గంగాధర్, ప్రశాంత్, పోశెట్టి, నడిపి గంగాధర్ పాల్గొన్నారు.

రామన్నపేట్‌లో సాహూ మహరాజ్‌కు నివాళి

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్‌లో గురువారం షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి సాహూ మహరాజ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు

మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్‌లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో ఎస్సీ విద్యార్థినులకు డిగ్రీ ఫస్టియర్‌లో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లావణ్య గురువారం తెలిపారు. అడ్మిషన్లు పొందాలనుకునే విద్యార్థులు తగిన సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరై అడ్మిషన్ పొందాలని సూచించారు.

రైతు వ్యతిరేక విధానాలపై పోరాడాలి

కమ్మర్‌పల్లి: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై అందరు కలిసి సంఘటితంగా పోరాడాలని ఏఐయూకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి దేవరాం పిలుపునిచ్చారు. గురువారం కమ్మర్‌పల్లి మండలం హాసకొత్తూర్‌లో నిర్వహించిన అఖిల భారత ఐక్య రైతు సంఘం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు వ్యతిరేక విధానాలను సంఘటితంగా కలిసి పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సారా సురేశ్, నాయకులు సత్యనారాయణగౌడ్, బాలయ్య, బాలకిషన్, సత్తెక్క, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

బోధన్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల డిమాండ్ల సాధనకు దేశ వ్యాప్తంగా జూలై 9న తలపెట్టిన సమ్మె నోటీస్‌ను గురువారం పట్టణ కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్‌లో సీడీపీవో పద్మకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్ అందించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నాయకులు నన్నేసాబ్, ప్రతినిధులు మంగ, రాణి, వత్సల, హసీష్, లావణ్య, పద్మ, గంగామణి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా నర్సారెడ్డి



బాల్కొండ: బీఆర్‌ఎస్ పార్టీ ముప్కాల్ మండల అధ్యక్షుడిగా బద్దం నర్సారెడ్డి నియామకం అయ్యారు. బాల్కొండ ఎమ్మెల్యే ఆయనకు నియామకపత్రాన్ని గురువారం అందజేశారు. బీఆర్‌ఎస్ ముప్కాల్ మండల అధ్యక్షుడిగా కొనసాగిన ముస్కు భూమేశ్వర్ బీజేపీలో చేరనున్నట్లు సమాచారం అందడంతో పార్టీ అధిష్టానం అధ్యక్షుడి మార్పు చేసినట్లు తెలిసింది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయాలి



పెర్కిట్: సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని ఆలూర్ తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో గంగాధర్ గ్రామ స్థాయి అధికారులకు సూచించారు. ఆలూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీ బ్లెస్సీ, ఆరోగ్య అధికారి సంతోష్, జీపీ కార్యదర్శులు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..



బోధన్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎడపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి వినీత్ కుమార్ రెడ్డి సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మండల స్థాయి వైద్య సిబ్బంది, ఆశావర్కర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయుష్ విభాగం వైద్యాధికారి వెంకటేశ్, రాజేశ్వర్, నాగరాజ్, కృష్ణమోహన్, స్టాఫ్ నర్సులు సుమలత పాల్గొన్నారు.

నవీపేట్‌లో..

రెంజల్: మహిళలు ఇంటి వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్‌రావు సూచించారు. నవీపేట్ మండల మహిళా సమాఖ్య సమావేశంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



గోవింద్‌రెడ్డి కాలనీలో మాట్లాడుతున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

మోర్తాడ్: ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. గురువారం రాత్రి మోర్తాడ్ జీపీ పరిధిలోని గోవింద్ రెడ్డి కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వాహనాలను, వాహనాల ధ్రువ పత్రాలను తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో మోర్తాడ్, కమ్మర్‌పల్లి ఎస్సైలు విక్రమ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం



గుంతను పూడ్చండి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. ఈ గుంతలో వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి. – సీహెచ్ వేణు, ఆర్మూర్

మాకు ఫొటో పంపండి – మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

ఆర్మూర్ : 90102 44405 | బాల్కొండ : 96666 49049 | బోధన్ : 99636 95349

రెవెన్యూ సదస్సులతో భూసమస్యలు పరిష్కారం



రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మహతో

వర్ని(చందూర్): భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలు పరిష్కారం అవుతుందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. చందూర్ తహసీల్ కార్యాలయాన్ని గురువారం పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా పరిష్కారమయ్యే సమస్యలను మండలాధికారులు వెంటనే పరిష్కరించాలని, జిల్లా సమస్య ఉంటే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.

నీరు నిలువ లేకుండా చూడాలి



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. ఆర్మూర్‌లోని 3, 17వ వార్డుల్లో వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం వార్డుల్లో పారిశుధ్య పనులు, పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించారు. పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, వార్డు అధికారులు దినేశ్, చక్రధర్, శానిటరి జవాన్లు, సిబ్బంది ఉన్నారు.

ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి

ఆర్మూర్: సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో అందించే ఉచిత ఫిజియోథెరపీని వైకల్యంతో బాధపడే పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ఎంఈవో రాజగంగారాం సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. భవిత కేంద్రంలో ప్రతివారం ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఫిజియోథెరపీ వైద్యురాలు రేణుక చిన్నారులకు ఫిజియోథెరపీ చికిత్స అందించారు. శిబిరంలో కిషన్, సురేశ్, అలేఖ్య, రఘు, రవి, కవిత తదితరులు పాల్గొన్నారు.



ఫిజియోథెరపీ అందిస్తున్న వైద్యురాలు

గ్రామ దేవతలకు జలాభిషేకం

బాల్కొండ : మండలంలోని నాగాపూర్‌లో గ్రామ దేవతలకు వీడీసీ సభ్యులు గురువారం జలాభిషేకం నిర్వహించారు. గోదావరి నుంచి నీటికి తీసుకొచ్చి వల గొడుగు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు చేపట్టారు. గ్రామంలోని మల్లన్న, వెంకటేశ్వర స్వామి, హనుమాన్, పోచమ్మ, తాతాయి ఆలయాల్లో జలాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.



ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

విప్లవోద్యమానికి డీవీకే ఆలోచనలు ఆచరణీయం

ఆర్మూర్: ప్రజాపంథా పోరాటాలకు పునాది వేసిన దుర్గంపూడి వెంకటకృష్ణ(డీవీకే) ఆలోచనలు విప్లవోద్యమానికి ఆచరణీయమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ నాయకులు దేవరాం కొనియాడారు. ఆర్మూర్ పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) పార్టీ కార్యాలయ ప్రాంగణంలో డీవీకే మూడో వర్ధంతి సభను గురువారం నిర్వహించారు. డీవీకే జీవిత కాలం పాటు బీడీ కార్మికుల అభ్యున్నతి కోసం, జీవన భృతి కోసం పోరాటం చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ముత్తన్న, జక్కం శేఖర్, ఎం నరేందర్, ఠాగూర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్, తాడ్‌బిలోలిలో..

బోధన్/ రెంజల్: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా సిద్ధాంత మార్గదర్శి డీవీకే వర్ధంతిని బోధన్ పట్టణ కేంద్రంలో ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవీకే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మల్లేశ్, శంకర్, సీతారాం, నాగమణి, చంద్రకళ, కార్యకర్తలు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలిలో దుర్గంపూడి వెంకట కృష్ణ(డీవీకే) వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఒడ్డెన్న, నసీర్, రాజేశ్వర్, పెద్దులు, గోపాల్, పోశెట్టి, గంగాధర్, జబ్బార్, హమీద్, శివాజీ, మక్కన్న తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో డీవీకే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

మంత్రిని కలిసిన నాయకులు

నందిపేట్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్యలను వివరించారు. బైండ్ల ప్రశాంత్, కిరణ్ అనుపాల్, తలారి రాకేశ్, లక్కంపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

